# 48. కరినాయనారు

కరినాయనారు అత్యంత శివభక్తులలో ఒకడు. తిరుకడవూరు వాసి. తమిళంలో మహాపండితుడు. ముగ్గురు రాజుల వద్దకు వెళ్లి తమిళకోవైలను పాడి ఆ పాటలకు రాజులిచ్చిన అనంత ధనరాసులతో గుళ్లు కట్టించేవాడు. ఈ విధంగా శైవమతాన్ని వ్యాప్తి నొనరించాడు. శివభక్తులను గూడ చక్కగా ఆదరించేవాడు. ఈ విధంగా శివునికి అత్యంత ఇష్టుడైనాడు.

నిజమైన భక్తుడు దేవుని కొఱకే జీవిస్తాడు. నాయనార్ తనకున్నదంతా శివార్చన కొఱకై వినియోగించాడు. నీ జన్మ భగవంతుని సృష్టి. నీ తల్లి, తండ్రి ఆయనే. నీ గురువు, స్నేహితుడు గూడ భగవంతుడే. నీకు బహుధా శక్తియుక్తుల ప్రసాదించాడు. నీకు వివిద వనరుల ననుగ్రహించాడు. ఇదంతా భగవదనుగ్రహమే. అంతా భగవంతునికి చెందినదే. భగవంతుడు సర్వాంతర్యామి. అందరిలో వున్నాడు. భక్తులు వారి సహాయ సంపత్తులు భగవదర్పితంగా అందరిసేవలో వినియోగించాలని అభిలషిస్తాడు. ఇది ధర్మపరులు ప్రవచించిన ధర్మ సూక్ష్మము. అందరిలోను భగవంతుని చూడు. అందరిలోని భగవంతునకు సేవలనర్పించు. నిస్వార్థముగా ప్రేమిస్తూ వితరణశీలిగా ధర్మమార్గములో నడుస్తూ నీ మార్గమునకు అవరోధము గల్పించు అహంకార మమకారములను తొలగించుకొని ఈ జన్మలోనే - కాదు ఈ క్షణమే భగవంతుని పొందుము.